నమస్తే మిత్రులారా,

cdeep, iit bombay వారి తరపున ఈ ట్యుటోరియల్ కి మిమ్మల్ని స్వాగతిస్తున్నాము. ఈ ట్యుటోరియల్ మీకు వీడియో క్లిప్ లని కానీ ఇతర చిత్ర దృశ్యాలని కానీ మూవీ క్లిప్ లని కానీ ఒక భాష నుండి మరో భాష లోకి ఎలా అనువదించాలో నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇది నేర్చుకోవడానికి హెడ్ సెట్ కానీ లేక ఒక మైక్రోఫోన్ కానీ మరియు కంప్యూటర్ కి అటాచ్ చేయగల స్పీకర్లు కానీ ఉండాలి.

మైక్రోసాఫ్ట్ వారి ఈ విండోస్ మూవీ మేకర్ అన్ని రకాల వర్షన్స్ కి లభ్యమవుతుంది. అనగా విండోస్ ME, XP, మరియు విస్తా వంటి వర్షన్ లకి కూడా లభ్యమవుతుంది. మీరు ఈ సాఫ్ట్ వేర్ ని www.microsoft.com/downloads నుండి ఉచితంగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

విండోస్ మూవీ మేకర్ ని నడిపించడానికి ఐకాన్ పైన రెండు సార్లు క్లిక్ చేయండి. ఇది మీ స్క్రీన్ పైన Empty Movie Project ని తెరుస్తుంది. స్క్రీన్ కి ఎడమ వైపు Movie Tasks ప్యానెల్ కలదు. ఇందులో రకరకాల సౌకర్యాలు ఉన్నాయి. ఇందులో మొదటిది " Capure Video " అనే ఆప్షన్. దీనిలో " Import Video " అనే మరొక ఆప్షన్ కలదు. దీనిని క్లిక్ చేయండి. ఇది "Import Video" అనే డైలాగ్ బాక్స్ ని తెరుస్తుంది. మీరు అనువదించాలనుకుంటున్న మీ వీడియో ఫైల్ అనగా .wmv ఫైల్ ఉన్న ఫోల్డర్ కి వెళ్లి ఆ ఫైల్ ని ఎంచుకోండి. ఆ తర్వాత " Import " పైన క్లిక్ చేయండి. మన వీడియో ఇప్పుడు విండోస్ మూవీ మేకర్ లోకి వచ్చేస్తుంది. ఇప్పుడు మన వీడియో Collection ప్యానెల్ లో చూపించబడుతుంది. ఒకవేళ వీడియో పెద్దదిగా ఉంటే విండోస్ మూవీ మేకర్ దానిని చిన్న చిన్న భాగాలుగా విభజిస్తుంది. వీటినన్నింటిని " Ctrl+A " నొక్కి ఎంపిక చేసుకోండి. ఇప్పుడు ఆ క్లిప్ ల మీద రైట్ క్లిక్ చేసి " Add to Timeline " అనే ఆప్షన్ ని ఎంచుకోండి. ఇప్పుడు ఆ వీడియో క్లిప్ లన్ని టైం లైన్ లో add చేయబడతాయి. ఇక్కడ వీడియో పక్కకున్న ప్లస్ బటన్ ని నొక్కండి. ఇప్పుడు ఆడియో టైం లైన్ ని చూడగలుగుతారు. ఒక క్లిప్ ని దాని పైన క్లిక్ చేసి ఎంచుకోండి. తర్వాత రైట్ క్లిక్ నొక్కి " Select All " ఆప్షన్ ని ఎంచుకోండి. అన్ని ఆడియో క్లిప్ లు ఎంపిక చేయబడతాయి. ఇప్పుడు Main Menu లోకి వెళ్ళండి. అందులో Audio ని తర్వాత Mute ని క్లిక్ చేయండి. మన వీడియో లో ఇప్పుడు ఆడియో తీసివేయబడింది. వీడియో పక్కకున్న మైనస్ బటన్ ని నొక్కండి.

టైం లైన్ లో మన కరెంటు పొసిషన్ చూపించే ఫ్రేమ్ హెడ్ ని గమనించండి. సామాన్యంగా ఈ ఫ్రేమ్ హెడ్ టైం లైన్ మొదటి భాగము లో ఉంటుంది.

తర్వాత Tools పైన క్లిక్ చేయండి. ఇందులో " Narrate Time line " అనే ఆప్షన్ ని ఎంచుకోండి. ఇది మిమ్మల్ని Narrate Timeline స్క్రీన్ లోకి తీసుకువెళ్తుంది. మొట్టమొదట మీ నరేషన్ కి కావలసిన ఇన్ పుట్ లెవెల్ ని సరి

చూసుకోవాలి. అనగా మీ అనువాదానికి కావలసిన శబ్ద తీవ్రతని చూసుకోవాలి. ఈ ఇన్ పుట్ లెవెల్ పెట్టేటప్పుడు ఈ మీటర్ పై భాగములో ఉండే విధంగా, ఎరుపు రంగు భాగములోకి వెళ్ళకుండా వుండే విధంగా చూసుకోండి. ఒకవేళ ఇన్ పుట్ లెవెల్ బాగా తక్కువగా ఉన్నచో మనము రికార్డు చేసిన ఆడియో సరిగ్గా వినబడకపోవచ్చు. అదే విధంగా ఇన్ పుట్ లెవెల్ బాగా ఎక్కువగా ఉన్నచో రికార్డు చేసిన ఆడియో గోలగా మారే ప్రమాదము ఉంది.

మన ఆడియో మన కంప్యూటర్ లో రికార్డు చేసేందుకు " Start Narration " బటన్ పైన క్లిక్ చేయండి. మాములుగా మైక్రోఫోన్ లో మాట్లాడండి. ఇది మీ కోసం ఒకసారి చేసి చూపిస్తాను, చూడండి. ఇన్ పుట్ లెవెల్ ఇంత వరకు పెట్టి, ఫ్రేమ్ హెడ్ ని ఈ స్థానానికి మారుస్తున్నాను. ఎందుకంటే అసలు వీడియో లో ఇక్కడి నుండే అనువాదం మొదలైతుంది. ఇప్పుడు Start Narration పైన క్లిక్ చేస్తాను.

"నమస్తే మిత్రులారా, cdeep, iit bombay వారి తరఫున ఈ ట్యుటోరియల్ కి మిమ్మల్ని స్వాగతిస్తున్నాము. ఈ ట్యుటోరియల్ మీకు Camstudio నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది".

నేను ఇప్పుడు " Stop Narration " బటన్ పైన క్లిక్ చేసి ఈ నరేషన్ ని నిలిపివేస్తాను. ఒకటి గమనించండి, మీరు ఎప్పుదిన ఈ నరేషన్ ని అపివేసుకోవచ్చు. మూవీ మేకర్ మీ నరేషన్ ని ఒక ఆడియో ఫైల్ గా కంప్యూటర్ లో సేవ్ చేయమని అడుగుతుంది. మీకు కావలసిన పేరుతో కావలసిన ఫోల్డర్ లో సేవ్ చేసుకోవచ్చు. ఈ ఫోల్డర్ లో Narration 001 అనే పేరుతో సేవ్ చేయాలనుకుంటున్నాను. ఇప్పుడు " Save " పైన క్లిక్ చేయండి.

మీరు ఆడియో ఫైల్ సేవ్ చేసిన తర్వాత మీ ఆడియో ఫైల్ ఆడియో టైం లైన్ లోకి వచ్చేస్తుంది. ఈ ఆడియో ఫైల్ పైన క్లిక్ చేసి ఉంచి టైం లైన్ మీదుగా అటుఇటు జరుపుకోవచ్చు.

ఇప్పుడు మన పనిని మొత్తం ఒక ప్రాజెక్ట్ గా ఎలా సేవ్ చేసుకోవాలో నేర్చుకుందాం. ప్రాజెక్ట్ గా సేవ్ చెయడం ద్వారా ఇంతకు ముందు ఆపివేసిన దగ్గరి నుండి మళ్లీ మన డబ్బింగ్ కొనసాగించవచ్చు. " Ctrl+ S " నొక్కండి. మొదటిసారి Ctrl+ S నొక్కినప్పుడు ఆ ప్రాజెక్ట్ కి ఒక పేరు ఇవ్వవలసి ఉంటుంది. నేను ఈ ప్రాజెక్ట్ ని ఈ పేరుతో సేవ్ చేస్తున్నాను. " Save " పైన క్లిక్ చేయండి. తర్వాత ఎప్పుడైనా Ctrl+ S నొక్కినప్పుడు ఆ ఫైల్స్ అన్ని ఆటోమాటిక్ గా వాటికవే ఈ ప్రాజెక్ట్ లోకి సేవ్ చేయబడతాయి.

ఒకసారి ప్రాజెక్ట్ సేవ్ చేసుకున్న తర్వాత, మనం డబ్బింగ్ మానేసిన తర్వాత మనకి సమయం కుదిరినపుడు మళ్ళీ డబ్బింగ్ కొనసాగించవచ్చు." File " పై క్లిక్ చేసి, అందులో " Open Project " క్లిక్ చేసి మీకు కావలసిన ప్రాజెక్ట్ ని ఎంచుకోవచ్చు. మనము డబ్బింగ్ చేసేటప్పుడు మనము ఎక్కడినుండి డబ్బింగ్ కొనసాగిస్తున్నామో అక్కడ ఫ్రేమ్ హెడ్ ఉండేలా చూసుకోండి. డబ్బింగ్ చేస్తున్నప్పుడు మధ్యమధ్య లో ప్రాజెక్ట్ ని సేవ్ చేసుకోవడం కూడా మర్చిపోకండి.

మన నరేషన్ మొత్తం పూర్తైన తర్వాత వీడియో ని తయారు చేయాలి. అది చేసేందుకు " Movie Taks " ప్యానెల్ లోకి వెళ్లి, " Finish Movie " లోని మొదటి ఆప్షన్ " save to my computer " ని నొక్కండి. ఇది " Save Movie Wizard "

అనే డైలాగ్ బాక్స్ ని ఓపెన్ చేస్తుంది. దీనిలో ఫైల్ పేరుని ఏ ఫోల్డర్ లో సేవ్ చేయాలనుకుంటున్నామో ఆ ఫోల్డర్ ని సూచించండి. నేను ఈ పేరు మరియు ఈ ఫోల్డర్ సూచించాను. " Next " బటన్ ని క్లిక్ చేయండి. ఇక్కడ అవుట్ పుట్ ఫైల్స్ యొక్క క్వాలిటీ ని నిర్ణయించుకోవచ్చు.

ఇదేంటో వివరంగా చూద్దాం. " Best quality for playback on my computer " ని సెలెక్ట్ చేసుకోవడం ద్వారా చాలా మంచి క్వాలిటీ వీడియో వస్తుంది, కానీ ఫైల్ సైజ్ పెద్దది. " Best fit to file size " ద్వారా కొంచెం తక్కువ క్వాలిటీ ఉన్న వీడియో వస్తుంది, కానీ ఫైల్ సైజ్ చిన్నదిగా ఉంటుంది. " Other settings " ఆప్షన్ ద్వారా ఈ ఫైల్ ఎన్ని రకాలుగా సేవ్ చేసుకోవచ్చునో అవన్నీ కనిపిస్తాయి.

మనకి ఎటువంటి వీడియో కావాలో దానికి సరిపడే ఆప్షన్ ని ఎంచుకోవాలి. నేను ఇప్పుడు Best fit to file size ని ఎంచుకోని, ఆ ఫైల్ సైజు ని తర్టి MB అనగా ముప్పయ్ MB లకి మార్చుకుంటున్నాను. ఈ వీడియో లక్షణాలు కింద చూపిచబడతాయి. నేను డబ్బింగ్ చెప్తున్న వీడియో యొక్క ఫైల్ సైజు ముప్పయ్ MB. నేను డబ్బింగ్ చేసిన ఫైల్ సైజ్ కూడా ఇదే సైజ్ లో ఉండాలి కాబట్టి ఈ ఆప్షన్ ని ఎంచుకుంటున్నాను. ఇది అవసరం లేదనుకుంటే మనకిష్టమైన సైజులో కూడా వీడియో తయారు చేసుకోవచ్చు. ఉదాహరణకి ట్వంటీ ఫైవ్ MB అని తీసుకుందాం. కింద వీడియో లక్షణాలు మారడం మీరు గమనించి ఉండవచ్చు. ఇప్పడు నాకు కావలసిన ముప్పయ్ మ్బ పెట్టుకోని " Next " ని క్లిక్ చేస్తున్నాను. ఇప్పుడు వీడియో మీ కంప్యూటర్లో సేవ్ అవుతుంది.

ఇప్పుడు " Finish " పైన క్లిక్ చేయండి. డబ్బింగ్ చేసిన వీడియో రెడీ.

ఇదే పద్ధతిలో మీరు మీకు కావలసిన వీడియోలని, మూవీ క్లిప్ లని డబ్బింగ్ చేసుకోవచ్చు. ఈ ట్యుటోరియల్ మీకు ఎంతో ఉపయోగపడిందని భావిస్తున్నాను.

మరి సెలవు.

క్రాంతికుమార్

Cdeep, IIT Bombay.